నవ సమాజ నిర్మాణంలో

## యువత భాగస్వామ్యం కావాలి



3లో


# ప్రజాపక్షం

PRAJAPAKSHAM

స్తంభాద్రి భద్రాద్రి

గురువారం | 27 | జూన్ | 2024

పేజీలు 8


# కొత్తగూడెం..
# తాగునీటి సమస్యకు ఇక చెక్



## రూ.124.48 కోట్లతో మంచినీటి పథకం

**-నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రులు**

**-ఫలించిన కూనంనేని కృషి**






ప్రజాపక్షం/ ఖమ్మం :

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యకు ఇక శాశ్వత పరిష్కారం లభించనుంది. అనేక దశాబ్దాలుగా వేసవి వచ్చిందంటే చాలు కొత్తగూడెంలో నీటి ఎద్దడితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. పలు బస్తీలలో బోర్లు ఎండిపోయి ట్యాంకర్ల పై ఆధారపడే వారు. 2009లో తొలిసారి కొత్తగూడెం శాసన సభ్యునిగా ఎన్నికైన కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం

మిగతా 2లో..




హోటళ్లు, రెస్టారెంట్లు

## పరిశుభ్రత పాటించాలి



**-అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**-పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీ**

2లో

## సారూ.. ఇకనైనా మారండి

**-పోలీస్ శాఖను అప్రతిష్ట పాలు చేస్తున్న కొందరి తీరు**

**-రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశమైన ఖమ్మం పోలీసుల వ్యవహార శైలి**

ప్రజాపక్షం/ ఖమ్మం : వరుస ఎదురు దెబ్బలు. మొత్తం శాఖకే అప్రతిష్ట ఇటువంటి పరిస్థితిలో పోలీస్ అధికారులు ఇకనైనా తమ తీరును మార్చుకోవాల్సి ఉంది. కాని ఎందుకో ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అమాత్యుల వద్ద ప్రాపకం పొందెందుకు చట్ట పరిధిని దాటి అధికారాన్ని ఉపయోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో కొందరు పోలీస్ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ఐపిసి సెక్షన్లు, ఇతర నియమ నిబంధనలు కాగితాలకే పరిమితం

మిగతా 2లో..



# కొత్తగూడెం..
# తాగునీటి సమస్యకు ఇక చెక్

**(మొదటిపేజీ తరువాయి)**
అధికారుల సహకారంతో ఒక ప్రణాళికను రూపొందించారు. అప్పటి ప్రభుత్వం ఆమోదించిన నిధుల విడుదలలో జరిగిన జాప్యం కారణంగా ప్రాజెక్టు అలానే నిలిచిపోయింది. మధ్యలో పదేళ్లు గడిచినా ఎవరు దీని గురించి పట్టించుకోలేదు. 2023లో కూనంనేని సాంబశివరావు తిరిగి కొత్తగూడెం శాసన సభ్యునిగా ఎన్నిక కాగానే ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల దృష్టికి ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్యను తీసుకెళ్లి అమృత స్కీమ్‌లో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిధులతో రూ. 124.48 కోట్లతో ప్రాజెక్టును మంజూరు చేయించారు. ఇందులో భాగంగా కిన్నెరసాని నుండి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధితో పాటు 150 కిలో మీటర్ల మేర నూతన పైపులైన్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందించనున్నారు. ఈ పథకానికి 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించనుండగా 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 10 శాతం మున్సిపల్ నిధులను వెచ్చించనున్నారు. 2.65 లక్షల లీటర్ల నీటిని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద నిర్మించే ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేస్తారు. అక్కడి నుంచి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్మించిన ఉపరితల నీటి ట్యాంకులకు నీటిని సరఫరా చేస్తారు. పాత కొత్తగూడెం, విశ్వనాథ కాలనీ, రామవరం లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో నీటిని సరఫరా చేయనున్నారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. గతంలో ప్రతిపాదనలు పంపించామని కాని 2014, 2018 లో ఎన్నికైన శాసన సభ్యులు దీనిని పట్టించుకోలేదని ఆయన తెలిపారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో కూడా పలుఅభివృద్ధి పనులను త్వరలో మొదలు పెడతామని తెలిపారు.

# సారూ.. ఇకనైనా మారండి

**(మొదటిపేజీ తరువాయి)** చేసి పరిధిని దాటి అధికారాన్ని ప్రయోగించి అమాయకులపై అక్రమ కేసులు బనాయించిన సంగతి అందరికీ తెలిసిందే. ఒక మాటలో చెప్పాలంటే కొందరు అధికారులకు పోలీస్ బాసుల కంటే రాజకీయ నేతల మాటే వేద వాక్కు అయింది.ఇలా ప్రవర్తించి ఇటీవల కొందరు విధుల నుంచి తప్పించబడిన విషయం విధితమే. అంతటి తీవ్ర వివాదాల తర్వా త రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత పోలీసుల తీరు మారుతుందని చాలా మంది భావించారు. కాని అలా జరగ లేదు. నిన్న మొ న్నటి వ్యవహారాలు మళ్లీ పోలీస్ శాఖను బదనాం చేశాయి. న్యాయస్థానాల అక్షింతలు పోలీస్ శాఖ ప్రతిష్టను మసకబారేలా చేస్తున్నాయి. ఖమ్మం నగర పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన తీరు ఇప్పు డు చర్చనీయాంశమైంది. ఒక కేసు ఆరుగురు ముద్దాయిలు. ఆరుగురు ముద్దాయిల విషయంలో పోలీస్ అధికారి మూడురకాల వ్యవహరించాడు. ఒక ముద్దాయికి స్టేషన్‌లో రాచమర్యాదలు చేసి నీ పని నువ్వు చేసుకో అంటూ వదిలేశాడు. మరోక వ్యక్తి విషయంలో వేటాడి వెంటాడి అరెస్టు చేసి జైలుకు పంపించారు. మరోక వ్యక్తి విషయంలో న్యాయస్థానాల జోక్యం, బెయిల్ మంజూరు ఆ తర్వాత వ్యాఖ్యలు తెలిసిందే. గతంలో అంటే ఒక వ్యక్తి పోలీస్ శాఖను ప్రభావితం చేశాడని అందులో ఉన్న పోలీస్ అధికారి తన పరిధి దాటి విస్తృత అధికారాలను ప్రయోగించాడని విమర్శలు వచ్చాయి. ఇప్పుడు జరుగుతున్నదాని వెనక ఎవరున్నరనేది చర్చనీయాంశం కాలేదు కాని పోలీస్ అధికారి తీరు మాత్రం విమర్శలకు తావిచ్చింది. కొందరు పోలీస్ అధికారులు గత పాలనలో నేరస్తులను ఆదరించి బాధితులను దండించిన విషయం ఇప్పటికి ప్రజ లు మరిచిపోలేదు. అదే తీరు కనబరిస్తే ప్రజాప్రతినిధులు తద్వారా ప్ర భుత్వం అప్రతిష్ట మూట కట్టుకోవాల్సి వస్తుంది. కొందరి అత్యుత్సాహం మొత్తం వ్యవస్థకు చెడ్డ పేరు తీసుకు వస్తుంది. ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకుని న్యాయ, అన్యాయాలను విచక్షణతో గుర్తించి ప్రజల్లో పోలీస్ శాఖ కీర్తిని మరోసారి ఇనుమడింపజేయాలని పైరవీలు లేకుం డా పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరుగుతుందన్న భావనను కలిగించాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులు ఆ దిశగా ఆలోచన చేస్తారని ఆశిద్దాం.

# నీట్ పరీక్ష లీకేజీపై సమగ్ర విచారణ జరిపించండి





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఎన్‌టిఏ ను రద్దు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నూతన బస్టాండ్ ఎదుట విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు పోలీసులు, విద్యార్థి, యువజన నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి మస్తాన్, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ కుమార్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల లక్ష్మి నారాయణ తదితరులు మాట్లాడుతూ మే ఐదున నీట్ పరీక్ష నిర్వహించారని దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని వారు తెలిపారు. ఎన్‌టిఏ ప్రకటించిన నీట్ ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. ఆరుగురు విద్యార్థులకు 720

**-ఎన్‌టిఏను రద్దు చేయాలి**
**-లీకేజీ బాధ్యులను శిక్షించాలి**
**-విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన**
**-నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం**

మార్కులకు గాను 720 మార్కులు రావడం వారి అనుమానాలకు సాక్ష్యమన్నారు. వారంతా ఒకే సెంటర్ లో పరీక్ష రాసిన వారేనని తెలిపారు. నీట్ పరీక్ష లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఎన్‌టిఏ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలన్నారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా పెడచెవిన పెట్టిందన్నారు. లీకేజీ బాధ్యులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పవన్, మనోజ్, అయ్యప్ప, నరేష్, గోపి, సుధాకర్, రాజు, మనోజ్, వినోదరావు, క్రాంతి, మణికంత, గోపి, రామకృష్ణ, శ్రీనివాసరావు, నాగరాజు, కూరపాటి శ్రీను, రమేష్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘ నేతలపై కేసు కొట్టివేత



**ప్రజాపక్షం/ ఖమ్మం :** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాల చెల్లింపుతో పాటు ఇతర డిమాండ్లపై రాష్ట్ర వ్యాప్త సమ్మె జరుగుతున్న సమయంలో 2018లో కార్మిక సంఘాల నాయకులపై నమోదైన కేసును కొట్టివేస్తూ ఖమ్మం న్యాయస్థానం తీర్పును వెలువరించింది. సమ్మె జరుగుతున్న సమయంలో పారిశుధ్య నిర్వహణకు అధికారులు పోటీ కార్మికులను తీసుకు రాగా కార్మిక సంఘాల నేతలు అడ్డుకున్నారు. దీనిపై మందా వెంకటేశ్వర్లు, తుమ్మా విష్ణువర్ధన్‌రెడ్డి, సిహెచ్ విప్లవ్‌కుమార్, జినిక శ్రీను, తాళ్లపల్లి రాములు పై అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం కేసును కొట్టి వేస్తూ ఖమ్మం న్యాయస్థానం తీర్పునిచ్చింది. కార్మిక నేతల పక్షాన పొట్లపల్లి విప్లవ్‌కుమార్, సంధ్య వాదించారు.

## కరాటేతో ఆత్మవిశ్వాసం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** కరాటే ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని 45వ డివిజన్ కార్పొరేటర్ బుడిగెం శ్రీనివాస్ తెలిపారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 రోజులుగా ఝాన్సీలక్ష్మి భాయి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డిఫెన్స్ ఫర్ గర్ల్స్ పేరుతో ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులు సాహసోపేత విన్యాసాలను ప్రదర్శించారు. దాడులు జరిగినప్పుడుఎలా ఎదుర్కొవాలి అనే అంశంపై తర్ఫీదునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సామినేని సీతయ్య, రాకం శ్యాంబాబు, కొండమీద వెంకట్, మందా వెంకటేశ్వర్లు, కరాటే మాస్టర్ బాబు, పాషా, షకీరా హాజరయ్యారు.

## హోటళ్లు, రెస్టారెంట్లు
# పరిశుభ్రత పాటించాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** హోటళ్లు, రెస్టారెంట్లు పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ తో కలిసి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో గల స్పందన ఫుడ్ పాలెస్, కోణార్క్ రెస్టారెంట్, పాత బస్టాండ్ రోడ్డులోని శ్రీ ప్రియలక్ష్మి బేకరీ అండ్ జనరల్ స్టోర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్ పరిసరాలు, సరుకులు, ఫ్రిజ్‌లలో నిల్వ ఉన్న పదార్థాలను పరిశీలించారు. ఆహార పదార్థాల ప్యాకులపై కాల పరిమితిని పరిశీలించారు. రెస్టారెంట్‌లో వాడే ప్రతి ప్యాక్‌కి తయారీ, కాల పరిమితి నమోదు ఉండాలని కాల పరిమితులు దాటిన పదార్థాలు వాడరాదని అదనపు కలెక్టర్ తెలిపారు. కిచెన్‌లో పనిచేసే వారంతా శుభ్రంగా ఉండాలని చేతులు, తలకు మాస్కులు ధరించేలా చూడాల న్నారు. రుచి కొరకు హానీకర రసాయనాలు వాడి ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా ఉంటే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. వినియో గదారులకు పరిశుభ్రమైన, హైజెనిక్ ఆహార పదార్థాలు అందజేయాలన్నారు. కిరాణ జనరల్ స్టోర్స్‌లలో ప్రతి ప్యాకింగ్‌పై తయారీ, కాల పరిమితి తేదీలు, తయారీ దారు, గరిష్ట అమ్మకం ధర ఉండా లన్నారు. కల్తీ వస్తువులు అమ్మరాదని వినియోగదారులకు నష్టం కలిగించేలా చర్యలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. తహసీల్దార్లు హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణ షాపులు తనిఖీలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, ఆర్ఐలు రవి, రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాణంలో

# యువత భాగస్వామ్యం కావాలి

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలిచి నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీస్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్దార్ పటేల్ స్టేడియం నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటి కంటే భయాంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాలా కీలకమైందన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల రవాణా, సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనార్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీస్ శాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెం.8712671111 ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గడిచిన ఆరేళ్లలో 204 కేసుల్లో 265 మందిని అరెస్ట్ చేసి రూ. 11 కోట్ల విలువ చేసే 9008 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో గంజాయి మత్తుకు అలవాటు పడిన 165 మందికి సైకాలజిస్టు ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు మాదక ద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమ వంతు సహకారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని వైరా, కల్లూరు, ఖమ్మం రూరల్ డివిజన్ ఏసిపి అధికారులు, అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఎస్‌హెచ్‌వోలు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువతను, విద్యార్థులను, స్థానిక పౌరులను చైతన్యపరుస్తూ అవగాహన ర్యాలీ లు నిర్వహించారు. వారం రోజుల పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి, అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, ఏసిపి రమణ మూర్తి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, సిఐలు భానుప్రకాష్, శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌రహిత సమాజం కోసం కృషి చేయాలి

**- ఎమ్మెల్యే జారే**




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** డ్రగ్స్ రహిత సమాజం కోసం , మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బుధవారం పోలీస్ వారు ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిషేదం అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వాడకంతో పాటు గంజాయికి అలవాటు పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారన్నారు. అటువంటి మత్తు పదార్థాల వాడకం, గంజాయి రవాణాను పూర్తిగా రూపు మాపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకమైన పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్ రహిత సమాజం, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్‌స్టేషన్ నుండి విద్యార్థులతో ర్యాలీ చేపట్టి పట్టణంలో ప్రదర్శనగా వెళ్లి మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ జితేందర్‌రెడ్డి, ఎస్‌ఐలు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, నండ్రు రమేష్‌బాబు, నాగేశ్వరరావు, జూపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు విరమించుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆగస్టు నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచినా వ్యవసాయేతర భూముల విలువలు పెంచడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు పడతాయన్నారు. రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు లోపు ఆరు గ్యారెంటీలు అమలు కాకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ భూముల ధరలు పెంచాలి కాని వ్యవసాయేతర భూములు, స్థలాల ధరలను పెంచడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలపై భారంపడుతుందన్నారు. ఆగస్టు లోపు రేషన్ కార్డులు ప్రతి పేదవానికి అందేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఆగస్టు లోపు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్యారెంటీలు అమలు చేయకపోతే సెప్టెంబరులో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శంకర్ మృతి సిపిఐకి తీరనిలోటు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** సిపిఐ పార్టీ అభ్యున్నతి కోసం సైనికుడిలా అహర్నిషలు కృషిచేసే శంకర్ మృతి పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని జాన్‌బాద్‌తండాలో సంస్మరణసభను నిర్వహించారు. తొలుత ఏర్పాటు చేసిన స్మారకస్థూపాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్‌తో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎర్రజెండా చేతబట్టి పేదల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించాడన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపున తన బాధ్యతగా స్వీకరించి ఎర్రజెండా రెపరెపలకు కృషి చేశాడన్నారు. అటువంటి వ్యక్తి తీవ్రంగా కలిసివేసిందన్నారు. కుటుంబానికి సిపిఐ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుదన్నారు. అనంతరం వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో మాలోత్ శంకర్‌నాయక్, కస్నాతండా ఎంపిటీసీ రామ్మూర్తి, కొత్త రాంరెడ్డి, ఇస్లావత్ రాములు, దారేడు మాజీ సర్పంచ్ బత్తిని సీతారాములు, మాలోత్ సోమ్లా, చెరుపుల రాంబాబు, మాలోత్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# గుండెపోటుతో సిపిఐ కార్యకర్త మృతి

**- మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన పోటు, దండి**



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌కు చెందిన సిపిఐ కార్యకర్త మొగిచర్ల రాము(38) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండాకప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, చెరుకుపల్లి భాస్కర్, ఏఐఎల్ జాతీయసమితిసభ్యులు, న్యాయవాది ఓరుగంటి శేషగిరి, గ్రామశాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, సిపిఐ నాయకులు దండి రంగారావు, మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి, వెంపటి రాము తదితరులు ఉన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలి




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పోలీసుల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. దీని వలన సమాజంలో గౌరవం ను కోల్పోవటం కాకుండా నేరప్రవృత్తిని కలిగి ఉంటారని అన్నారు. మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని అన్నారు. అదే విధంగా నేలకొండపల్లి  మండలం లోని గువ్వలగూడెం లో పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.బోదులబండ లో వైద్యాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్దాల వలన జరిగే అనర్ధాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రీజనల్‌లో 620 బస్సులు తిప్పుతున్నాం..



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలో ఖమ్మం రీజనల్ పరిధిలో తెలంగాణ అర్‌టీసీ బస్సులు 620 వరకు నడుస్తున్నట్లు ఖమ్మం ఆర్.యం. ఆజ్మీరా సరేరామ్ అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఆర్‌టీసీ బస్‌స్టాండ్ ను బుధవారం తనీఖీ చేశారు. బస్టాండ్ ను కలియతిరిగారు. చెత్త చెదారం ను తొలిగించాలని ఆదేశించారు. ప్రయాణికుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తను విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...ఖమ్మం రీజనల్ పరిధిలో ఏడు డిపోల పరిధిలో మొత్తం 620 బస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం ను తిప్పుతున్నట్లు పేర్కోన్నారు.  ప్రతీ రోజు మహలక్ష్మి పధకం కింద దాదాపు 50 శాతం కు పైగా సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం రీజనల్ లాభాల బాటలోనే ఉందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీయం. శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్‌రావు సేవలు మరవలేనివి



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** స్వాతంత్ర సమరయోధుడు కొత్తా జనార్ధన్‌రావు సేవలు మరవలేనివి అని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రం లో వాసవి భవన్ లో స్వాతంత్ర సమరయోధుడు, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు కొత్తా జనార్ధన్ రావు సంతాప సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఈ ప్రాంతంలో ప్రజాహిత కార్యక్రమాలు చేయటంలో ఆయన కు మించిన వారు లేరని అన్నారు. మండలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన చూపిన మార్గం ను ప్రతీ ఒక్కరూ అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, రేగూరి హమనుమంతరావు, దోసపాటి శేఖర్, వాసవి భవన్ అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కొరకు సమావేశం



**ప్రజాపక్షం/పినపాకః** తెలంగాణలో స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కొరకు ఎంఈఓ వీరస్వామి ఆధ్వర్యంలో పినపాక మండలంలో బుధవారం ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక మండలాల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం లో ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 26 తేదీ పినపాక, 27 న అశ్వాపురం మణుగూరు మండలాల్లో సెలక్షన్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అటవీ భూమిని కబ్జా చేసిన వారిని శిక్షించాలి



**ప్రజాపక్షం/సుజాతనగర్ః** సుజాతనగర్ మండలం లోని గరీబ్ పేట గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం పరిధిలోగల ఫారెస్ట్ భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జా చేస్తున్నారని గరీబ్ పేట గ్రామస్తులు బుధవారం అటవీ శాఖ అధికారికి ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఎకరం భూమిని చిట్టి రామవరం కి చెందిన వ్యక్తి కొంత మంది వ్యక్తుల సహాయ సహకారాలతో అటవీ భూమిని కబ్జా చేయాలని ఆ భూమిని రాత్రికి రాత్రే దున్నడం జరిగిందని తెలిపారు. భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని గరీబ్‌పేట గ్రామస్తులు అంతా జిల్లా అటవీ అధికారిని కోరారు. విలువైన అటవీ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మ ణ్, బోడ రవికుమార్, మేకపోతుల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కసనబోయిన రామ్మూర్తి, కల్కుంట్ల వెంకటేష్, చినాల వెంకన్న, రెడ్డబోయిన సాయికుమార్, నున్న లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

## పల్టీ కొట్టిన లారీ



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** అదుపు తప్పి లారీ పల్టీ కొట్టిన సంఘటన బుధవారం మండల పరిధిలోని సారపాక గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీజీ 17 కేజెడ్ 7679 నెంబర్ గల లారీ గోధుమల లోడుతో జగదల్పూర్ నుండి రాజమండ్రి వెళ్తుంది. ఈ క్రమంలో సారపాక గ్రామంలోని పాత సారపాక మూలు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పక్కనే ఉన్న కాలవలో పడిపోయింది. ఈప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయాలపాలయ్యారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బూర్గంపాడు పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## చెత్త సేకరణ వాహనం ప్రారంభం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయితీలో చెత్త సేకరణ నూతన వాహనాన్ని ఎంపిడివో జములారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలో ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పంచాయితీ వాహనం మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు సిబ్బందికి అందించాలన్నారు. ఈకార్యక్మంలో తాళ్లగొమ్మూరు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ సలోమీ, పంచాయితీ కార్యదర్శి తలగాని మురళి, గ్రామ పెద్దలు బెల్లకొండ రామారావు, బెల్లకొండ ప్రసాద్, చల్లకోటి పూర్ణచందరరావు, ముత్యాల సాగర్, కేసాగని శ్రీనివాస్ గౌడ్, పాటి నారాయణరెడ్డి, సాంబశివరావు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పనులు..!

**-ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు**
**-ఎంఈఓ దృష్టి సారించాలని వేడుకోలు**







**ప్రజాపక్షం/కరకగూడెంః** మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామపంచాయితీ పరిధి లోని రేగుళ్ల ఉపాధ్యాయుడు విద్యార్థులతో పనులు చేపిస్తున్నారు. విద్యా బుద్ధులు నేర్పించాల్సిన పంతులు పాఠశాలలో పనులు చేపిస్తున్నారు. బకెట్లతో వాటర్ మోస్తున్న స్కూల్ పిల్లలు పక్కన టీచర్లు ఉండి కూడా దగ్గ రుండి పని చేపిస్తున్నారు. పిల్లల్ని భయపెట్టించి పిల్లల తల్లిదండ్రులతో పాత్రికేయులకు ఫోన్ చేసి అలా సరదాగానే చేపించారని చెబుతున్నారు. మా బడి కాంట్రాక్టు ఆ బడిని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాలను అందంగా చేస్తామని చెప్పుడు తప్ప చేయకుండా బిల్లు చేసుకుంటున్నారని ఊర్లో వాళ్ళు ఆవేదనతో ప్రజాపక్షానికి తెలిపారు. ఇదే అదునుగా భావించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలతో స్కూల్లో నీళ్లు లేక పిల్లలతోనే మీరు మోపిస్తున్నారు ఇదేంటని తల్లిదండ్రులు అడగ్గా నీళ్లు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ఉపాధ్యాయుడు ఆవరణలో ఉన్న బకెట్లతో వాటర్ పట్టిస్తూ చదువుకున్న చదువుకోవాల్సిన పిల్లలతో పనులు చేపిస్తున్నారు. పిల్లలతో పనిచేపిస్తున్నారు ఏంటి సార్ అని చరవాణిలో అడగ్గా పిల్లలతో సరదగా మేము పనులు చేపిస్తాం అని సమాధానం ఇచ్చారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు ఈ విధంగా పనులు చేపిస్తుండటం.. విద్యార్థి తల్లిదండ్రులు మా ఇంట్లోనే మేము మా పిల్లల చేత చేపించని పనులు పాఠశాలలో చేర్పించడం ఏంటని అంటున్నారు. ఈ విషయమై సంబంధిత ఎంఈఓ, విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇలా చేయటం కొంత మంది ఉపాధ్యాయులు వల్ల పిల్లలు చదువుకోకుండా ఆగం ఆగం అవుతున్నారు. ఇలాంటి వాళ్ళని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్ డిమాండ్ చేశారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి






**ప్రజాపక్షం/సుజాతనగర్ః** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ సూచించారు. బుధవారం వేపలగడ్డ గ్రామంలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ కొకైన్ మార్ఫిన్ బ్రౌన్ షుగర్ గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి యువత తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు గంజాయిని అరికట్టడంలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కళాశాలలో విద్యార్థులు గంజాయికి ఎక్కువగా అలవాటు పడుతున్నారని సరైన అవగాహన లేక చెడు అలవాట్లకు బానిసలు అవ్వడానికి కారణాలు అవుతున్నాయని తెలిపారు.18 నుండి 21 సంవత్సరాలు గల ప్రతి మనిషికి స్వర్ణ యుగం అంటారన్నారు. ఈ కార్యక్రమంలోచుంచుపల్లి సిఐ ఆర్ వెంకటేశ్వర్లు, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దయాకర్ రావు, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, సుజాతనగర్ ఎస్ఐ జుబేదా బేగం, ఏఎస్ఐ రామకృష్ణ, కళాశాల డైరెక్టర్లు బత్తుల శ్రీకాంత్, సైదయ్య, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుల్ బాలు, నరేష్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువలపై పట్టింపేదీ..?



**ప్రజాపక్షం/కల్లూరుః** పంటల పోషణకు ప్రధానమైన కాలువలు, ఉప కాలువలు మరమ్మత్తులకు నోచుకోకపోవడం వలన అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల లోపం తో కాలువలు లోప భూయిష్టంగా ఉన్నవి. దీనివలన నీరు పారే పరిస్థితి కనపడటం లేదు. గత పది సంవత్సరాలుగా రిటైనింగ్ వాల్స్, షట్టర్లు తుప్పుబట్టి పాడైపోయి మరమ్మత్తులకు నోచుకోకపోవడం వల్ల పంట కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. కల్లూరు నుంచి మధిర వెళుతున్న బ్రాంచ్ కాలువ దాని ఉప కాలవలలో షట్టర్లు తుప్పు పట్టి పోవడం రిటైనింగ్ వాల్స్ కూలిపోవడం తో వాతావరణం మంచిగా ఉంటే సాగరు నిండితే నీటి సరఫరా ప్రారంభమైతే పంట నీరు పంటలకు చేరే పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారుతుంది. గత పది సంవత్సరాల నుండి మరమ్మత్తులకు నోచుకోకపోవడం వల్ల పంట కాలువలపై పట్టింపు లేకపోవడం వల్ల షట్టర్లు శిథిలావస్థకు చేరడం, మరికొన్ని దొంగల పాలు కావడం, రిటైనింగ్ వాల్స్ నాణ్యత లోపంతో శిథిలావస్థకు చేరుకొని పోవడం వల్ల సాగర కాలువలు పరిస్థితి సాగుకు నీరు సరఫరాకు అనుకూలంగా లేదని కల్లూరు ఎస్సీ ఈ కార్యాలయ పరిధిలో మండలాల పరిధిలో కాలువలు అధ్వానంగా ఉన్నాయని రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. సాగుకు నీరు వచ్చే సమయానికల్లా పంట కాలువల పరిస్థితి మరమ్మతులు చేసి నీటిని సక్రమంగా అందేలా చూడాలని కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, వైరా, మధిర, బోనకల్ , ఏన్కూరు, ఎర్రుపాలెం,10 మండలాల రైతులు అధికారులను కోరుతున్నారు.

# పెన్షన్ల కోసం ఎదురుచూపు..!



**-కొడుకులు కూతుళ్లు ప్రభుత్వ ఉద్యోగులు..**
**తండ్రులు తల్లులకు ఆసరా పెన్షన్లు**
**-7000కే వికలాంగుల సర్టిఫికెట్**
**-అవినీతి బాటలో ప్రభుత్వ డాక్టర్లు**
**-ఆసరా పెన్షన్‌దారుల్లో అనర్హులే ఎక్కువ**

**ప్రజాపక్షం/కూసుమంచి:** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు వికలాంగులకు వృద్ధులకు ఆసరా పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి వారిని ఆర్థికపరంగా ఆదుకోవాలని తలవంపుతో పనిచేస్తూ ఆసరా పెన్షన్లు ప్రవేశపెట్టి వందల కోట్ల రూపాయలు హెచ్చిస్తూ భారతదేశంలోని అత్యధిక ఎక్కువ పెన్షన్ ఇచ్చే తెలంగాణ రాష్ట్రంగా నిలుస్తూ అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటూ ఆసరా పెన్షన్ ఇవ్వాలనే తలంపుతో పనిచేస్తున్న క్రమంలో ఈ పెన్షన్ పథకం కాస్త కొందరికి ఉద్యోగ పథకంగా మారి ప్రభుత్వంపై కోట్లాది రూపాయల భారం పడుతూ ఆర్థిక వ్యవస్థ కుంటుపడే పరిస్థితికి వచ్చిందనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆసరా పెన్షన్ పథకంలో భాగంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, హెచ్ఐవి, కల్లుగీత, బీడీ, మొదలైన వారికి కొన్ని నియమ నిబంధనలతో పెన్షన్లు ఇస్తున్న క్రమంలోనే ఈ పెన్షన్లు ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగం పొందుతున్న కుటుంబంలో తల్లిదండ్రులలో ఏ ఒక్కరికి కూడా ఆసరా పెన్షన్ ఇవ్వకూడదని నియమం ఉన్నప్పటికీ ఇక్కడ అవేమీ నియమ నిబంధనలో పని చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగం చేసే కుటుంబంలోని దేశారతుగా పెన్షన్లు పొందుతున్నారు. కూసుమంచి మండలంలో పదివేల మందికి ప్రభుత్వం ఆసరా పెన్షన్ ఇస్తున్నప్పటికీ అందులో సుమారు 5000 మంది అనార్హతతో పెన్షన్లు పొందుతున్నారని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదని కూసుమంచి మండలంలోని అనేక గ్రామాల్లో ప్రజలు చెప్తున్నారు. ముఖ్యంగా మండలంలో 41 గ్రామపంచాయతీ లు 64 సివార్లతో ఉన్న కూసుమంచి మండలంలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగం పోలీస్, టీచర్, పర్మినెంట్ కండక్టర్, వార్డెన్, దేవాదాయ, డాక్టర్, వివిధ రకాల ప్రభుత్వ ఇంజనీర్లు, సెంట్రల్ గవర్నమెంట్ ఇంకా అనేక రకాల ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో ఉద్యోగాలు చేసే వారి కుటుంబాల్లో ఆసరా పెన్షన్లు కచ్చితంగా పొందుతున్నారని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వ ఉద్యోగము తమకుటుంబంలో రాకముందే పెన్షన్ పొందుతున్న వారు కొందరైతే ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా తమ రాజకీయ పలుకుబడితో పైరవీలు చేసి పెన్షన్లు పొందుతున్న వారు అనేకమంది ఉన్నారు అని చెప్పడంలో కూడా ఎటువంటి సందేహం లేదు.

**అర్హులకు పెన్షన్లు ఎప్పుడు ఇస్తారో...?**

మండలంలో అనేకమంది ఆసరా పెన్షన్ కు అర్హత కలిగి ఉండి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొందరికైతే సంవత్సరం తరబడి మరికొందరికి అర్థ సంవత్సరం మరికొందరికి నేలలు తరబడి దరఖాస్తు చేసుకున్న పెన్షన్ రాక ఎదురుచూస్తున్న వారు ఉన్నారు. ఇది ఎలా ఉండగా అనర్హులే పెన్షన్ పొందటం అర్హత కలిగిన వారిలో ఒక రకమైన సామాజిక మానసిక ఉద్రిక్తతలకు దారి తెస్తుంది.

**7000 కే వికలాంగుల సర్టిఫికెట్...**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వికలాంగులకు అందిస్తున్న పెన్షన్ పథకాన్ని కొందరు వ్యక్తులు ఈ పథకాన్ని అప్రతిష్ట పాలు చేసే పద్ధతుల కు పాల్పడుతూ అడ్డగోలుగా వికలాంగుల సర్టిఫికెట్లు అందిస్తున్నారు. సదరం క్యాంపు లో భాగంగా సర్టిఫికెట్ కు వెళ్లిన వివిధ రకాల వికలాంగులకు అర్హత లేకపోయినా అర్హత ఉన్నట్లు ప్రభుత్వ డాక్టర్లు అక్రమ డబ్బు అర్జనకై దళారులను పెట్టుకొని ఒక్కొక్కరికి ఏడు వేల రూపాయలు చొప్పున లంచం తీసుకుంటూ పరిమితికి మించిన పర్సంటేజ్ కూడా సర్టిఫికెట్ లో చూపుతూ తప్పుడు సర్టిఫికెట్లు అందిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పర్సంటేజీలు ఇవ్వడం అర్హత లేని వారికి అర్హత ఉన్నట్లు ఇవ్వడం డబ్బులు ఇవ్వకపోతే అర్హత ఉన్న లేనట్లుగా ఇవ్వటం ప్రభుత్వ డాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా అవినీతి అక్రమాలకు పాల్పడి ఈ యొక్క ఆసరా పెన్షన్ పథకాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నట్లు గ్రామాల్లో అక్రమంగా వికలాంగుల పెన్షన్ తీసుకున్న వారిని చూస్తుంటే వారి యొక్క విధులు విధి నిర్వహణ తేటతెల్లమవుతుందని చెప్పడంలో నిస్సందేహమైన అంశం.

**చిత్తశుద్ధిలేని రాజకీయ నాయకులు...**

మండలంలోని అనేక గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు నిబంధనల ప్రకారము ఆసరా పెన్షన్లు ప్రభుత్వ నుంచి ఇప్పించాలని అనే విషయాన్ని విస్మరించి తమ అనీయులకు ఏ రకంగా నైనా అర్హత లేకపోయినా తమ రాజకీయ ప్రెస్టేజ్ కోసం పెన్షన్లు ఇప్పించే పనిలో పడి అర్హతలను మరిచి ప్రభుత్వ అధికారులపైనే ఒత్తిడి చేసి పెన్షన్లు పొందటం ఒక రకమైన ప్రెస్ స్టేషన్ గా మారిపోయింది. ఈ భారం ప్రభుత్వం పై లేక మళ్లీ తిరిగి ప్రజలపైనే పడుతుందనే సోయి సోరంతిని మరవడం వారి రాజకీయ అజ్ఞానానికే నిదర్శనంగా ఉందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

**ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం...**

వివిధ గ్రామాల్లో అక్రమంగా అనర్హతలతో పెన్షన్లు పొందుతున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కుటుంబాల్లో పెన్షన్లు పొందుతున్నారని తెలిసినప్పటికీ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా ఉండటం ఆసరా పెన్షన్ పథకం అవినీతికి ఆలవాలంగా మారిపోయింద నీ చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి వివరణ...**

ప్రభుత్వ ఉద్యోగం చేసే కుటుంబాల్లో ఆసరా పెన్షన్ లపై ప్రజాపక్షం రిపోర్టర్ వివరణ కోరగా కూసుమంచి ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఏ ఒక్కరి కుటుంబంలోనైనా ఆసరా పెన్షన్లు ఇవ్వకూడదని నిబంధన ఉన్నదని స్పష్టంగా తెలిపారు. అయితే మా దృష్టికి వచ్చిన వాటిని తొలగిస్తున్నామని ఇంకా గ్రామాల్లోనే మాకు రిప్రెజెంటేషన్ ఇస్తే వాటిపై వెరిఫికేషన్ చేసి తొలగిస్తామని తెలిపారు.

# పత్తి పొలాల్లో రైతుల సందడి

**ఆట పాటలతో విత్తనాలు వేస్తున్న కూలీలు**



వర్షం పలకరించడంతో రైతన్నలు పులకరించి పోయారు. రోజున అరక కట్టి ఎన్నో ఆశలతో వర్షా కాలం సాగుకు శ్రీకారం చుట్టారు. మండలంలో కురిసిన వర్షంతో పంట భూముల్లో రైతులు, రైతు కూలీల కోలాహలం కనిపించింది. కొందరు రైతులు హలాలు చేతపట్టి పొలాలు దున్నగా మరి కొందరు ఇప్పటికే సిద్ధం చేసిన భూముల్లో పూలతాడుతో లేదా అచ్చు తొలి పత్తి విత్తనాలు పెడుతున్నారు. ఇంకొందరు పంటలు వేసేందుకు భూములను శుభ్రం చేస్తున్నారు. పత్తి విత్తనాలను ఎన్ఎస్ఎఫ్ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షురాలు జాడి సరిత, దుర్గం స్వాతి, రామటెంకి సంధ్య, జాడి సిందు, దుర్గం గౌరమ్మ, దుర్గం లావణ్య, అపర్ణ, జాడి మంగమ్మ, జిమ్మిడి అదిలక్ష్మి , జాడి ధనలక్ష్మి , దుర్గం నర్సక్క, ఆటపాలతో పత్తి గింజలను విత్తారు.

-ప్రజాపక్షం/కరకగూడెం

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎంపిడివో అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రధాన సెంటర్ వరకు మాదకద్రవ్యాల నిరోధించాలని కోరుతూ ప్రధాన సెంటర్ వరకు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపిడివో అశోక్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞను చేయించారు. నేడు యువతను కొందరు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వినియోగించుకుంటున్నారని, అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు కానీ, కుటుంబ సభ్యులు ఎవరైనా మాదక ద్రవ్యాలకు బానిసైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కనకం తనూజ, హెచ్ఎం వాజీద్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/కరకగూడెంః** సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు. బుధవారం కరకగూడెం మండల ఎంపీడీఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. ఇందుకు గాను కాచి వడగాచిన నీళ్లు సేవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, ఎంపీడీఓ దేవ వర కుమార్, జె ఈ, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి పోలీసు శాఖ కృషి



**ప్రజాపక్షం/పినపాకః** రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు నిరోధించడానికి పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని ఏడూళ్ళ బయ్యారం సీఐ కరుణాకర్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమని, డ్రగ్స్ విష ప్రయోగం లాంటిదని, కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. డ్రగ్స్ సప్లై చేస్తున్న సంఘ విద్రోహ శక్తులు చేతిలో యువత జీవితాలు చిన్నభిన్నమవుతున్నాయని, తెలిసీ తెలియని వయసులో పిల్లలు డ్రగ్స్ తీసుకుంటూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. కొందరు కావాలని తమ అక్రమ ఆదాయం కోసం పిల్లలకు యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారన్నారు.

## నర్సరీలను పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండల పరిధిలోని అంజనాపురం, మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీలలోని నర్సరీలను లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్, డిఆర్‌డివో విద్యా చందన బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా నర్సరీలలో మొక్కల పెంపకంపై పలు సూచనలను సలహాలను అందించారు. నర్సరీలోని మొక్కలను షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని ఆదేశించారు. ఎండ తీవ్రను బట్టి ఉదయం, సాయంత్రం మొక్కలకు నీటి అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జములారెడ్డి, ఎస్‌బిఎం కన్సల్టెంట్ రేవతి, ఏపివో శ్రీలక్ష్మి , పంచాయితీ కార్యదర్శులు పురుషోత్తం, భవాని, ఈసీ వెంకట్, టీఏలు స్వాతి, ఎఫ్ఏ లింగా, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యులను కలిసిన నాయకులు




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** పార్లమెంట్ సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా ఢిల్లీ వేదికగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డిని, మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ చొరవతో మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్‌గాంధీ, పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకులు, అడ్వకేట్ భజన సతీష్‌కుమార్‌లు కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బయ్యారం సొసైటీ సభ్యులు సీతారామరెడ్డి, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెల్లం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల దాగుడుమూతలకు కళ్లెం..!

- ఏదులాపుం చెరువు సర్వేకై రెవెన్యూకు లెటర్
- ఆందోళనలో మట్టిమాఫియా, భూ ఆక్రమణదారులు
- ప్రజాపక్షం వరుస కథనాలతో కొలిక్కి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి అందిన ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఏదులాపురం చెరువును సర్వేకు సహకరించాలని రెవిన్యూకు ఇరిగేషన్‌నుంచి ఎట్టకేలకు లేటర్ అందింది. మంచినీటి జీవనాధరమైన చెరువుపై మట్టిమాఫియా అండతో జరిగిన కబ్జాలపై ప్రజాపక్షం చేసిన అక్షరపోరాటంతో ఓ కొలిక్కి రాబోతుంది.ఇప్పటిదాక అధికారులు ఆడిన దాగుడుమూతలకు ఇక కళ్లెం పడినట్లైంది. ప్రజాపక్షం అందించిన వరుస కథనాలు జిల్లా వ్యాప్తంగా తీవ్రచర్చనీయాంశం కావడంతో అధికారులు మొద్దు నిద్రవిడారు.


GOVERNMENT OF TELANGANA
IRRIGATION AND CAD DEPARTMENT

From
N. Manmadha Rao, M.Tech
Deputy Executive Engineer,
Irrigation Sub-Division No-1,
Khammam Rural (M)

To
The Tahsildar
Khammam Rural(M)
Khammam Dist.

Lr No: DEE/ISD-1/KMM/2024-25/ Date: 25.06.2024

Sir/Madam,

Sub: - Irrigation & CAD Department - Request to fix the boundaries of Edhulla cheruvu of Edhullapuram (V), Khammam Rural (M), Khammam Dist - Reg.

Ref: - Arising

***********

With Reference to above subject cited, Edhulla cheruvu tank is situated in Edhullapuram (V) of Khammam Rural (M) having an ayacut of 340.00 Acres, the individual who are adjoining the tank are trying to encroach the shikam land and some are encroaching into the shikam land by up lifting the shikam area and when attempt to infiltrate such encroachments they are saying that the land belongs to their own patta land, and also the public representatives raise the issue to the Hon'ble minister for Revenue, Housing and Information & Public Relation during the public Grievances.

Hence in this regard, I request the Tahsildar, Khammam Rural for the joint inspection and survey under intimation to the under signed office for fix up the boundaries of Edhulla cheruvu to prevent the tank from the further encroachments.

Yours faithfully
Deputy Executive Engineer,
Irrigation Sub Division No-1, Khammam

RECEIVED ON
Date 26-06-2024
Signature
INWARD SECTION
TAHSILDAR OFFICE
KHAMMAM RURAL

డిప్యూటి ఎక్సిక్యూటీవ్ ఇంజనీర్ ఎన్ మన్మధరావుపేరుతో తహశీల్దార్‌కు చెరువు బౌండీలను ఏర్పాటు చేయాలని కోరారు. 340ఎకరాల ఆయకట్టు కలిగిన చెరువు ఆక్రమణకు గురైనట్టు ప్రజల నుంచి ఫిర్యాదులు అందినట్టు పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెరువు ఆక్రమణపై ఫిర్యాదు అందినట్టు వివరించారు. చెరువు శిఖం భూములను తమ సొంత పట్టభూములుగా చూపిస్తున్నారని, వాటిని చూడాల్సిందిగా కోరారు.

**అధికారుల చోద్యంతోనే...**

100ఎకరాలు కలిగిన చెరువు కింద గతంలో 340ఎకరాలలో ఆయకట్టు ఉండేది. ఏదులాపురంతో పాటు పెద్దతండా, గుర్రాలపాడులోని పంటపొలాలు సాగు అయ్యేవి. ఈ ప్రాంతాలతో రియల్ వెంచర్లు ఏర్పాటుకావడంతో 60ఎకరాల ఆయకట్టు మాత్రమే ఉంది. చెరువు ఎండిపోవడంతో రైతులు తమ భూముల్లోకి మట్టిని తోలుకునేందుకు అనుమతులు తీసుకున్నారు. ఇంతవరకు బాగానే ఉన్న ఇక్కడే అసలు కథ మొదలైంది. మట్టిమాఫియా,చెరువును ఆక్రమించుకున్నవారితో కలిసి ఆ భూముల్లోనే మట్టిని నింపి ఆక్రమించుకున్నారు. పోసిన వేల ట్రిప్పుల మట్టిని ప్రస్తుతం తొలగించాలన్న నెలలు సమయం పట్టేలా దుశ్చర్యలకు పాల్పడ్డారు. ఈ తతంగం అంతా ఇరిగేషన్ అధికారుల దృష్టికి వెళ్లిన పట్టించుకోకుండా చోద్యం చూసారు. దీంతో చెరువు విధ్వసం కావడంతో పాటు కబ్జాకు కూడా గురయ్యింది.

**ప్రభుత్వదాయానికి భారీగ గండీ..**

ఏదైన ప్రభుత్వ భూమిలో మట్టిని తవ్వి ఇతర ప్రదేశాలకు తరలించాలంటే ముందుగా రెవిన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. ఎంత విస్తీర్ణంలో చెరువు మట్టిని తొడుకుంటామనేది దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి క్యూబిక్ మీటర్ ప్రకారం కట్టించుకుని అనుమతులు జారీ చేస్తారు. అదే రైతుల పొలాలకు చెరువు మట్టిని తరలించుకుంటే ప్రభుత్వానికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అసరం లేదు. కానీ మట్టిమాఫియా ప్రవేశంతో అనుమతుల స్వరూపం మారిపోయింది. భూ ఆక్రమణదారులతో చేతులు కలిపి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొట్టారు. ప్రభుత్వ అనుమతుల మేరకు మట్టిని తరలించి ఉంటే రూ.1వరకు ఆదాయంవచ్చేది. కానీ ఓ ఇరిగేషన్ అధికారికి ఉన్న చీకటి ఒప్పందంతో భారీ నష్టంవాటిల్లింది.

**ఎట్టకేలకు కదిలిన అధికారులు...**

ప్రజాపక్షం వరుస కథనాలతో ఇరిగేషన్ అధికారులు ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్‌ను చెరువు వద్ద కాపలాగా నియమించారు. సర్వే చేసే వరకు చెరువు పరిశరప్రాంతాలలో ఉన్న భూములలో ఎటువంటి పనులు జరగకుండా ఆదేశాలు ఇచ్చారు. ఓ రైతు తన పొలంలో మట్టిని చదును చేపించుకుంటుండగా సదరు అధికారి బంద్‌చేపించాడు. చెరువు సర్వే చేపట్టనున్నారని, అప్పటివరకు తట్టెడు మట్టిని కూడా కదిలించవద్దని అడ్డుకున్నాడు. అంతేకాకుండా అక్కడే ఉండి చెరువులో ఎటువంటి పనులు జరగకుండా పర్యవేక్షణ చేశాడు.

# మన దేశం కోసమే మన దేహం

-మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అంతా పోరాడాలి
-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మన దేహం దేశం కోసం పనిచేయాలని, మదక ద్రవ్యాలకు బానిసలై పాడు చేసుకోవద్దని, వీటికివ్యతిరేకంగా అంతా పోరాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. అంతర్జాతీయ మాదర ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోస్టాఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఆశ, అంగన్వాడీ వర్కర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఎస్పి రోహిత్ రాజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అతిపెద్ద జిల్లా అని, ఇంతపెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనేందుకు రావడం అభినందనీయం అన్నారు. డ్రగ్ రహితసమాజంగా అంతా ముందుకు సాగాలన్నారు. దీనిపై అందరికీ అవగాహన కలిగేలా కళా ప్రదర్శనలు చేయాలని చెప్పారు. ఎస్పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. కేవలం ఈ ఆరు మాసాల్లో 5000 కేజీల గంజాయిని అరికట్టడంతో పాటు 30 కేసులు నమోదు చేసినట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతోపాటు ప్రజలు, దివ్యాంగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తల్లాడ ఎస్సై బి.కొండలరావు అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని తెలిపారు. బుధవారం రెడ్డిగూడెం క్రీస్తు కాలేజి నుండి తల్లాడ ప్రభుత్వ పాఠశాల వరకు 2కే రన్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లాడ రింగ్ సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం చేశారు. ఈస ందర్భంగా ఎస్సై కొండలరావు మాట్లాడుతూ యువత మేల్కొని మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్‌ను మెరుగుపర్చుకోవాలని తెలిపారు. మత్తు అనే మహమ్మారి నుండి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిషేదించటం జరిగిందని, డ్రగ్స్ వాడినా, అమ్మినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయాలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవి కుమార్, ఎండిఓ చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్రి నర్సింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కటికి కిరన్, సామినేని రామప్పరావు, షేక్.జమలాల్, రవీంద్ర, పోలీస్ సిబ్బంది, తల్లాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా




**ప్రజాపక్షం/భద్రాచలం :** సులాబ్ కాంప్లెక్స్ పనుల నిర్మాణం పేరుతో ఆటో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే సహంచేది లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. భద్రాద్రి గ్రామీణ ఆటో డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అడ్డా వద్ద బుధవారం ఆయన కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అడ్డా సమీపంలో సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని చూస్తున్నారని, అదే జరిగితే ఏళ్ల తరబడి ఇక్కడ జీవనంసాగిస్తున్న ఆటో కార్మికులు బ్రతుకు దెరువు కోల్పోతారని చెప్పారు. సులాబ్ కాంప్లెక్స్‌ను ఆర్టిసి గోడ లోపలని భాగంలో కూడా నిర్మించుకోచవచ్చని, దీనిని అధికారులు పరిశీలిన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, సిపిఐ నాయుకులు కల్లూరి వెంకటేశ్వరరావు, రావులపల్లి రవికుమార్,ముత్యాలవిశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, ఏపూరిబ్రహ్మం, పూర్ణచంద్రరావు, ఎల్లారెడ్డి, ఆటోయూనియన్ నాయకులు జల్లారపురమేష్, ఎస్‌కె అజీం, బోస్ లక్ష్మ ణ్, దేగల చంటి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మానవాళికి పెను ప్రమాదం




**ప్రజాపక్షం/కల్లూరుః** డ్రగ్స్ మానవాళికి పెను ప్రమాదమని ఎస్సై షాకీర్ తెలిపారు. డ్రగ్స్ పై కల్లూరు లోని జాతీయ రహదారిపై ర్యాలీ మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల అనేక అంతరాలు ఇబ్బందులు ఉన్నాయని గంజాయి అధికంగా మత్తునిస్తుందని, అలాంటి వాటిని సమాజంలో చోటు లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం అని, వీటన్నిటికీ విద్యార్థులు ప్రజలు యువత సహకరించాలని కోరారు. గంజాయి, నాటుసారా తదితర మత్తునిచ్చే పదార్థాలు సరఫరా చేస్తే స్థావరాల సమాచారాన్ని అందించాలని యువతకు పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజంలో ఆదర్శంగా ఉండాలని యువతను ఎస్ఐ కోరారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు పట్టణానికి చెందిన కోఆపరేటివ్ బ్యాంక్ డీటెయిల్స్ ఎంప్లాయ్ గంగుల పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కనకం జనార్ధన్ రావు బుధవారం గంగుల పుల్లయ్య గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంగుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం నాగేంద్ర, జిల్లా కార్యదర్శి ఎం రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ఓం ప్రకాష్, డిసిసిబి కల్లూరు బ్రాంచ్ మేనేజర్ నాగల రాణి, అసిస్టెంట్ మేనేజర్ సత్తి పుష్ప, రిటైర్డ్ మేనేజర్ ఊటుకూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో సంగీతం శ్రీనివాసరావు వారి కుమారుడు సాయిచంద్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గంగా భవాని వాటర్ ప్లాంట్‌ను బుధవారం బిజెపి జిల్లా పార్లమెంట్ నాయకులు తాండ్ర వినోద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వాటర్ ప్లాంట్ నూతనంగా నిర్మించడం హర్షణీయమని , గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించి ప్రజలకు మినరల్ వాటర్ అందించే విధంగా చర్యలు తీసుకున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. అలాగే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం ఎలాగైతే కష్టపడి పనిచేశారో రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ తరపున పోటీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎల్లవేళలా ఈ జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఏ సమస్యలు ఉన్న అందరూ కలవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగుల్, బిజెపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, రవి రాథోడ్, రాయల రమేష్, ఎల్లంకి సుధాకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి చుక్కలు చూపించిన రైతులు



- విర్రవీగిన వారు ఉనికి కోల్పోయారు
- ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించాలి
- జూలై 8న రైతు సంఘం జిల్లా మహాసభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాచలం :** రైతులపై విచక్షణా రహితంగా విరుచుకుపడ్డ బిజెపికి దేశంలోని రైతులు చుక్కలు చూపించారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. జూలైన 8 దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో జరిగే రైతు సంఘం జిల్లా రెండవ మహాసభసన్నాహక సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాధం అధ్యక్షతన బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగావిచ్చేసిన ఆయన మాట్లాడుతూ అధికారం దర్భంతో బిజెపిదేశంలో ఇష్టానుసారంగా వ్యవహరించిందని, దేశానికి వెన్నెముకైన రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. రైతుల నెత్తిమీద నల్ల చట్టాలను రుద్ది వారి మనుగడును తుడిచిపెట్టేందుకు కుట్రలు చేశారన్నారు. హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న రైతులను దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా హింసించారని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ పోరాటంలో అనేకమంది రైతులు బిజేపి మూలంగా ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఈ ఫలితంగా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపికి గుణపాఠం చెప్పారని, తిరుగు లేని శక్తిగా ఉన్నామంటూ విర్రవీగిన వారు సొంతగాప్రభుత్వానికి ఏర్పాటు చేసుకోలేని పరిస్థితికి దిగజారారని చెప్పారు. మత తత్వాన్ని ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నించిన ఎవ్వరికైనా గుణపాఠం తప్పదన్నారు. అనంతరం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి బ్రహ్మం మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించేందుకు పాలకులు కృషి చేయాలన్నారు. ఏకకాలంలో రూ.2 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని హామి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ రైతుకు మేలు చేయాలని, కటాఫ్ డేట్‌తో సంబంధం లేకుండా బ్యాంకుల్లో రూ.2 లక్షల రుణం ఉన్న ప్రతీ ఒక్కరికీ మాఫీ వర్తింపజేయాలన్నారు. పోడుభూముల సమస్యలు పరిష్కరించి గిరిజన రైతులను ఆదుకోవాలని, రైతుభరోసా పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర నరేంద్ర, ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్,సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, రైతుసంఘం గౌరవఅధ్యక్షులు సరెడ్డి పుల్లారెడ్డి, బికేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్ర రావు, కిలిమి ఎల్లారెడ్డి, మందపాటి సుధాకర్ రెడ్డి, ఏపూరి వెంకటేశ్వర రావు, చిరుమామిడి వెంకటేశ్వరరావు, నూపా తిరుపతి, నూపాపోతయ్య, పాలంచ రామారావు, కుంజా నూకరత్నం, పొడియం ఆది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణకు సహకారం మానుకోవాలి

ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్



**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని అధికారులు పరోక్షంగా ప్రైవేటీకరణకు అందిస్తున్న సహకారం మానుకోవాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. బుధవారం పీవీ కాలనీలోని కెవెల్ మహేంద్ర భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపరేటర్లు లేరని ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని సింగరేణి ఉన్నతాధికారులకు తప్పుడు సాంకేతాలిస్తూ పరోక్షంగా ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయిస్తున్నారని ఈ విధానం సరైంది కాదన్నారు. దీనిని గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. సపోర్టింగ్ ఎక్విప్మెంట్, డోజర్స్, గ్రేడర్స్ సర్వే ఆఫ్ ఆయి ఉన్నప్పటికీ ఆన్‌రోల్ చూపిస్తున్నది ఎందుకని ప్రశ్నించారు. వాటి స్థానంలో కొత్త మిషన్లు తీసుకురావాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా అడుగులు వేయకుండా ఉత్పత్తి రావడంలేదు. ఆపరేటర్ల కొరత ఉందని తప్పుదోవ పట్టించడం సరైంది కాదని చెబుతున్నారని అది కేవలం కల్పితమేనన్నారు. 11క్యూబిక్ మీటర్లు షవల్స్ సరిగా పనిచేయడం లేదు. భగీరథ షవల్ మాత్రమే నాణ్యమైన పని చేస్తోందన్నారు. 15 క్యూబిక్ మీటర్ల కేపాసిటీ వి రెండు ఉండగా, ఒక షావల్ లోడ్ తీసుకోవడానికి మొరాయిస్తోందని, అలాంటి వాటిపై దృష్టి సారించి సరైన మిషన్లు, డంపర్లు, రోడ్లు అందించాల్సింది పోయి మణుగూరుకు ఎవరూ ఆపరేటర్లు రావట్లేదని, మిషనరీ సరిగా నడవడం లేదని, ఉత్పత్తి తక్కువ వస్తోందని కల్పితాలు సృష్టిస్తూ సాకుగా చూపి పరోక్షంగా కొందరు స్థానిక అధికారులు ప్రైవేటీకరణకు ఉసిగొల్పుతున్నారన్నారు. ప్రతీ సంవత్సరం వార్షిక లక్ష్యాలను అధిగమిస్తున్నామని ఉన్నతాధికారులకు, ప్రజలకు, కార్మికులకు తప్పుడు సంకేతాలిస్తున్నారన్నారు. హాల్ రోడ్ల వైశాల్యంతో పాటు వర్క్ ప్లేస్ ఫేసింగ్, సర్వే ఆఫ్ అయిపోయిన మిషన్లతో పని చేపించడం నిలిపివేయాలన్నారు. డోజర్లు, గ్రేడర్లు లేక అనుకున్న స్థాయిలో ఉత్పత్తి కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హాల్ రోడ్లు బాగాలేక మంచి స్థితిలో ఉన్న డంపర్లు రిపేర్లతో పాటు కార్మికులు అనారోగ్యాల బారిన వడుతున్నారన్నారు. హాల్ రోడ్లు, వర్క్ ప్లేస్, ఫేసింగ్ వైశాల్యం మంచిగా చేస్తే ఒక్కో డంపర్ కు ఒక ట్రిప్పు పెరిగినా దాదాపు రోజుకు 4వేల పైచిలుకు ఓవర్ బర్డెన్ తీసే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు వాస్తవ పరిస్థితిని వివరించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నాం. అధికారులు తమ వైఖరిని మార్చుకొని కార్మికులను, పై అధికారులకు తప్పుడు నివేదికలు అందించరాదని లేని ఎడల తీవ్ర ప్రతిఘటన తప్పదని సింగరేణి కాలరిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి. రాంనరసయ్య. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ జి పుల్లారావు,ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జి గంగాధర్ రావు, ఎస్కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి



**ప్రజాపక్షం/ మధిర :** నేటి సమాజంలో యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని మధిర సిఐ డి.మధు అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మధిర పట్టణంలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా బుధవారం హైకేర్ హాస్పటల్ నుండి మెయిన్‌రోడ్డు తెలంగాణ తల్లి విగ్రహం వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్ధాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు భాగస్వామ్యులై వాటిని నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై పోలీస్‌శాఖ ఉక్కుపాదం మోపిందని, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్ధాలను అమ్మిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు యువత, విద్యార్థులంతా యాంటీ డ్రగ్స్ కమిటీల్లో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధిర ఎస్సై సంధ్య, పోలిస్ సిబ్బంది, వివిధ సేవా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేపే పాలేరులో మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/కూసుమంచి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారము జూన్ 28/6/ 2024 న కూసుమంచి మండలంలోని పాలేరులోని బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలు 5000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించ నున్నట్లు తెలిపారు. నిరుద్యోగులైన అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలవరకు వయసు ఉన్నవారు వీటిని ఈ జాబ్ మేళా ను వినియోగించుకోవాలన్నారు. నిరక్షరాశులయిన యువతీ యువకుల నుండి పీజీ చదివిన వారు వరకు అర్హత కలిగి ఉంటారని తెలిపారు. ఈ జాబ్ మేళాను పాలేరు నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసేవారు పూర్తి వివరాల కొరకు హెల్ప్ లైన్ నెంబర్ ఫోన్ నెంబర్లను 8886711991, 9642333668 సంప్రదించాలని కోరారు.

# ములకలపల్లిలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో అడిషనల్ కలెక్టర్ విద్యాచందన్ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం మండలంలోని నర్సరీలలో పెంచే మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఇచ్చే దుస్తులను పరిశీలించిన, సత్యంపేట అంగన్వాడీ కేంద్రంలో టీచర్ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో భారతి, ఎంపివో లక్ష్మయ్య, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని మం డల వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్, డాక్టర్ గోపి అన్నారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అని అన్నారు. మత్తు మందుకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ వాటి నిర్మూలనకు ప్రతిఒక్కరూ తమవంతుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత యాంటీ డ్రగ్స్ వారియర్‌గా మారాలి



**ప్రజాపక్షం/ చింతకాని :** యువత యాంటి డ్రగ్స్ వారియర్‌గా నిలిచి నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని చింతకాని ఎస్సై నాగుల్ మీరా అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని చింతకానిలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని ఎస్సై జెండా ఊపి ప్రారంభించారు. యువత మత్తు పదార్ధాలకు బానిసలు కాకుండా ఉండాలన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధి అని, అది చాప కింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రవీంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరిగడ్డి వాము దగ్ధం

**ప్రజాపక్షం/ చింతకాని :** మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో షేక్.దర్గయ్య అనే రైతుకు చెందిన వరిగడ్డి వాము బుధవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. బాధిత రైతు తన గేదెలు ఆవుల మేత కోసం రూ.50వేలు వెచ్చించి ఇటీవలే వరిగడ్డి కొనుగోలు చేశాడు. మధ్యాహ్నం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కన ఉన్న ఇళ్లు అందుబాటులో ఉన్న నీటితో మంటలను పాక్షికంగా అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో ఫైర్ ఇంజన్‌తో ఘటన ప్రాంతానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.

# లింక్ కాలువను త్వరగా పూర్తి చేయండి



## పరిశీలించిన సిపిఐ బృందం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సీతారామ ప్రాజెక్టు పరిధిలోని ఏన్కూరు వద్ద నుంచి నాగార్జున సాగర్ ఎడమ కాలువను కలిపే లింక్ కెనాల్‌ను త్వరగా పూర్తి చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం సిపిఐ ప్రతినిధులు లింక్ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ లింక్ కాలువను త్వరితగతిన పూర్తి చేస్తే సాగర్ రెండవ జోన్ ఆయకట్టుతో పాటు మధ్యతరహా ప్రాజెక్టులైనా వైరా, లంకా సాగర్, ఇతర చెరువులు, కుంటల కింద సాగు భూములకు నీటి ఇబ్బంది తప్పుతుందని ఆయన తెలిపారు. సాగర్ ఎడమ కాలువ రెండవ జోన్ పరిధిలో రైతులు నీటి ఎద్దడి కారణంగా ప్రతి యేటా నష్ట పోతున్నారని ఆయన తెలిపారు. కృష్ణా నది పై ఎగువన ప్రాజెక్టులు కట్టడం నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరందించే విషయంలో ఆశలు సన్నగిల్లుతున్నాయని హేమంతరావు తెలిపారు. గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్న కారణంగా సీతారామ ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేస్తే ఉమ్మడి ఖమ్మంజిల్లాకు ఉపయోగం జరుగుతుందని ఆయన తెలిపారు. సిపిఐ ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, నాయకులు శింగు నర్సింహారావు, ఏపూరి బ్రహ్మం తదితరులు ఉన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి




## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఈనెల 28న పాలేరులో చేపట్టే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మెగా జాబ్‌మేళాకు సంబంధించి రూపొందించిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ మధు సూదన్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర యువజన సర్వీసులు, టిజిఎస్‌టిఇపి హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూసుమంచి మండలం పాలేరులోని బివి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 28న శుక్రవారం ఉదయం 10 గంటల నుండి జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫార్మా, ఐటి, మార్కెటింగ్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటీవ్, కాల్ సెంటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అడ్మినిస్ట్రేషన్, రియల్ ఎస్టేట్, రిటైల్, హౌజ్ కీపింగ్, స్టోర్ మేనేజర్, డెలివరి బాయ్, వెల్డర్, ఫిట్టర్, చెఫ్, డ్రైవర్ మొదలగు విభాగాలలో చదువు లేని వారు మొదలుకుని పిజి అర్హత కలిగిన యువతీ, యువకులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ప్రాముఖ్యత కలిగిన 65 కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఐదువేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువతీ,యువకులు https://forms.gle/aWH1uo5poS6RrT3D6 లింక్ ద్వారా కాని క్యూఆర్ కోడ్ ద్వారా కాని స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్లు 8886711991, 9642333668 లను సంప్రదించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, డిఈవో సోమశేఖర శర్మ, జెడ్పి సిఈవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు వ్యాయామం కూడా అవసరం




## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతో పాటు వ్యాయామం కూడా ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒక రోజు అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పిల్లలకు వ్యాయామం క్రీడల వల్ల లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు క్రీడలపై ఆసక్తి కలిగేలా సౌకర్యాలతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులను నియామకం చేసిందన్నారు. పిల్లలను తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులు పునాది లాంటి వారన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వెలికితీయాలన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో క్రీడపై ఆసక్తి ఉంటుందని విద్యార్థుల ఆసక్తిని గుర్తించి ఆయా క్రీడల్లో వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి వారిని తీర్చిదిద్ది భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని అట్టి బాధ్యతను వ్యాయామ ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఉదయం నుంచి ఆరు, ఏడు గంటల పాటు చదువు చెబుతారని ఒక అరగంట మైదానానికి తీసుకు వస్తే వారు మానసిక ఉల్లాసం పొందుతారని చదివింది గ్రహించగలుగుతారని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గంలో ఆధునీక సౌకర్యాలతో అధునాతన మినీ స్టేడియంల నిర్మాణం చేసినట్లు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వీటిని అందుబాటులో ఉంచినట్లు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే క్రీడా శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో ఖమ్మంజిల్లా విద్యార్థులను నిలపాలని దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాకు చెందిన క్రీడా శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామం క్రీడలపై అవగాహన కల్పించారు. జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖర శర్మ, జెడ్పి సిఈవో ఎస్. వినోద్, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, కోచ్‌లు మూర్తి, ఎండి గౌస్, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నిర్లక్ష్యానికి యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కోయకట్టుగూడెం గ్రామంలో పంచాయితీ మోటార్ రిపేర్‌కు రావడంతో పంచాయితీ కార్యదర్శి ఓ ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌కి రిపేర్ చేయమని చెప్పగా మద్దుకూరు గ్రామానికి చుందిన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ పోట్రు రమేష్ కట్టుగూడెం గ్రామానికి చెందిన ఏరదేశి భద్రయ్య(22) సహాయం నిమిత్తం తీసుకుపోయి మండల విద్యుత్ శాఖ అధికారులు యలొసి అనుమతి లేకుండా ట్రాన్స్ఫార్మర్ దగ్గర రమేష్ నిలబడి భద్రయ్యను కారెంట్ తీగను పైకి విసరమనడంతో పైన



వున్న కరెంట్ తీగలకు చేతిలో వున్న తీగలు తగలడంతో భద్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతికి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ రమేష్ కారణమని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మృతదేహాన్ని పెట్టి బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు.

# భద్రాద్రిలో నేడు నలుగురు మంత్రుల పర్యటన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్ర మార్క సహా నలుగురు మంత్రులు పర్యటించ నున్నారు. మల్లు భట్టివిక్రమార్కతో పాటు ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివారెడ్డి పర్యటించనున్నారు. హైదరాబాద్‌లో బయలుదేరి ఉదయం 10.40 గంటలకు కొత్తగూడెం చేరుకుంటారు. కొత్తగూడెంలో అధికారులు, అనాధికారులతో సమావేశమవుతారు. 11 గంటలకు అమృత్ 2లో పథకంలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీకి మంచినీటిని అందించేందుకు రూ.124.48 కోట్లతో చేపట్టే మంచినీటి పథకానికి శంకుస్థాపన చేయనున్నారు. 12 గంటలకు గోదావరి వరదలపై మంత్రులు సమీక్షించ నున్నారు. రెండు గంటలకు మణుగూరు చేరుకుని అధికార, అనాధికారులతో సమావేశమవుతారు. ఇటీవల తల్లిని కోల్పోయిన పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆయన తల్లి రాములమ్మకు నివాళులర్పించిన మంత్రులు పద్మశ్రీ అవార్డు గ్రహీత రామచంద్రయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శిస్తారు. మణుగూరు నుంచి బయలుదేరి తిరిగి బేగంపేటకు చేరుకుంటారు.

# హెచ్‌పి గ్యాస్ సఖి సేవా కేంద్రం ప్రారంభం




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శ్రీ విజయ కృష్ణ గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో మహిళా ప్రోత్సాహంతో హెచ్‌పి గ్యాస్ సఖి సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా హెచ్‌పి గ్యాస్ కస్టమర్లు ఎప్పుడైనా గ్యాస్ సిలిండర్న్ నిర్ణీత ధరకే పొందవచ్చు. హెచ్‌పి గ్యాస్ కస్టమర్లు సఖి సేవా కేంద్రానికి వచ్చేటప్పుడు గ్యాస్ బుక్, ఫోన్ నెంబర్‌ను వెంట తీసుకొని రావాలి. వీరికి ఆన్లైన్‌లో సిలిండర్ బుక్ చేసి సబ్సిడీ పొందే విధంగా నిర్ణీత ధరకే గ్యాస్ సిలిండర్న్ అందిస్తారు. బయల దళారుల వద్ద ఎక్కువ రేటుకు తీసుకోకుండా హెచ్‌పి గ్యాస్ సఖీ కేంద్రం ద్వారా నిర్ణీత ధరకే గ్యాస్ సిలిండర్ను పొందవలసిందిగా ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సఖీ సేవా కేంద్రాన్ని వినియోగించవలసిందిగా శ్రీ విజయ కృష్ణ గ్యాస్ ఏజెన్సీ చంద్రుగొండ నిర్వాహకులు సురేష్ తెలియజేస్తున్నారు. ఈకార్యక్రమంలో ఆపరేటర్ నాగరాజు, సిబ్బంది, ఇమ్మడి అరుణకుమారి, నరసమ్మ, సీతమనమ్మ, దోసపాటి రాంబాబు, దోసపాటి శంకర్‌రావు, వెంకటరామయ్య, గోపాలకృష్ణ, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియమాకాల్లో ఎస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యతో పాటు ఉన్నత విలువలు కలిగి ఉండాలని ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం ఎస్‌బిఐటి కళాశాలలో పై ఇన్ఫోకామ్ నిర్వహించిన ప్రాంగణ నియమాకాల్లో విద్యార్థులను ఉద్దేశించి గుండాల కృష్ణ మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక మాంధ్యం లో కూడా ప్రాంగణ నియమాకాలు చేపట్టడం వాటిలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు వారు పనిచేసే ప్రాంతంలో విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ డా॥ ధాత్రి మాట్లాడుతూ ఐటి సర్వీసెస్, ఐటి ప్రొవైడర్ కంపెనీ అయిన పైఇన్ఫోకామ్ సంస్థలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగానికి జరిగిన ప్రాంగణ నియమాకాల్లో 185 మంది విద్యార్థులు పాల్గొన్నారని అందులో 68 మంది మౌఖిక పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు. 68 మందిలో చివరి దశ ఎంపికలో ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం తమ కళాశాలలో క్లర్క్, క్యాషియర్ ఉద్యోగాలకు మేనేజ్‌మెంట్ విద్యార్థులకు నియమాకాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పై ఇన్ఫోకామ్ సంస్థకు అర్హత సాధించిన విద్యార్థులకు మూడు నెలల శిక్షణ ఇస్తారని ఆ సమయంలో వారికి రూ. 20వేలు స్టైఫండ్ అందుతుందని ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్ తెలిపారు. శిక్షణ అనంతరం వారికి వార్షిక ఆదాయం రూ. 6.5 లక్షల నుంచి తొమ్మిది లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు 430 మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించామని ఆయన తెలిపారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పై ఇన్ఫోకామ్ హెచ్‌ఆర్, డైరెక్టర్ విజయ్‌జైస్వాల్, హెచ్ ఆర్ మేనేజర్ పీయూష్ తివారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. అమిత్ బిందాజ్, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జి. ప్రవీణ్‌కుమార్, జే. రవీంద్రబాబు, ఎస్. శ్రీనివాసరావు, టిపివో ఎన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.